తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
07 జనవరి 2026
పేజీలు : 12
Follow :

## 8వ రోజుకు చేరిన అఖిలపక్ష సమితి దీక్ష

### గొల్లపల్లి చీరకపల్లి రిజర్వాయర్ వ్యతిరేక దీక్షకు బీఆర్ఎస్ మద్దతు



**రేవల్లి, 06 జనవరి (జనంసాక్షి ) :** గొల్లపల్లి – చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిల పక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో 8 వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రేవల్లి మండల టిఆర్ఎస్ నాయకులు గొల్లపల్లి చీరకపల్లి రిజర్వాయర్ వ్యతిరేక పోరాట సమితి సభ్యులకు మద్దతు తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదుల మండలంలో కిలో మీటర్ దూరంలోనే రెండు రిజర్వాయర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకుందో ప్రజలకు సమాధానం చెప్పాలని హెచ్చరించారు. ఏదుల మండలం లోని ఎర్రగట్టు వీరాంజనేయ స్వామి రిజర్వాయర్ను గత ప్రభుత్వం 90% పనులు పూర్తి చేస్తే మిగిలిపోయిన 10 శాతం పనులను పూర్తి చేయకుండా కొత్త రిజర్వాయర్ ప్రతిపాదన చేయడం ఎంతో విడ్డూరంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి చీర్కపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, ఇప్పుడు రిజర్వాయర్ ప్రతిపాదన ఎవరి కమిషన్ల కోసం రిజర్వాయర్ ప్రతిపాదన చేశారో గ్రామ ప్రజలకు సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బోర్ల భీమయ్య మాజీ సర్పంచ్ శివరాం రెడ్డి, నాగపూర్ మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, మాజీ కో ఆప్షన్ ఖాజా, రేవల్లి ఉపసర్పంచ్ అబ్బాస్, తాజా ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి, రేవల్లి, తల్పునూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి. రామచంద్రయ్య ఆయా గ్రామాల రైతులు అఖిల పక్ష పోరాట సమితి కి మద్దతు ఇస్తూ ఏదుల రిజర్వాయర్ ముంపు వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు.

## కుమారుడి చేతిలో తండ్రి హతం

### సుత్తి కర్రతో .. తలపై దాడి

**పాపన్నపేట, 06 జనవరి (జనంసాక్షి ) :** డబ్బు కోసం తండ్రినే పెద్ద కుమారుడు హతమార్చాడు. ఈ విషాద సంఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధి లోని సీతానగర్ గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. సీతానగర్ గ్రామానికి చెందిన లంగాడి లక్ష్మయ్య (48) వ్యవసాయంతో పాటు ఓ లైన్ మెన్ వద్ద విద్యుత్ పనుల కోసం ప్రైవేటు సహాయకుడిగా పని చేస్తున్నాడు. ఇతడికి భార్య శేఖమ్మతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కొడుకు శ్రీకాంత్ వివాహానికి,వ్యవసాయానికి కొంత అప్పులు అయ్యాయి. పెద్ద కొడుకు శ్రీకాంత్ కు లక్ష్మయ్యకు తరచూ డబ్బుల కోసం గొడవ జరిగేది. డబ్బులు ఇవ్వకపోతే చంపుతా అంటూ తరచూ శ్రీకాంత్ తండ్రిని బెదిరించేవాడు. సోమవారం రాత్రి లక్ష్మయ్య ఇంటికి రాగానే శ్రీకాంత్ మళ్లీ డబ్బులు అడగడంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. శ్రీకాంత్ ఆవేశంలో ముందుగా సుత్తి తో




తండ్రిపై దాడి చేయగా తల్లి శేఖమ్మ అతని వద్ద నుంచి సుత్తిని లాక్కోవడంతో శ్రీకాంత్ మళ్లీ అక్కడే ఉన్న కర్రతో లక్ష్మయ్య తలపై దాడి చేయడంతో తీవ్ర గాయమైంది. వెంటనే కుటుంబీకులు మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య శేఖమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

### ప్రజా క్షేత్రంలో గెలిచిన కుటుంబంలో

## స్వేచ్ఛ కరువు

**రాజాపూర్, జనవరి 6(జనంసాక్షి) :** తెలంగాణ లో స్థానిక సంస్థల ఎన్నికలు ముందు బీసీ రిజర్వేషన్ పై గగ్గోలు పెట్టిన బీసీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఎక్కడ కూడ 42% రిజర్వేషన్ పై ఎక్కడ కనిపించని బీసీ నాయకుల డిమాండ్ కానీ, ప్రెస్ మీట్‌లు కానీ, ప్రభుత్వానికి మెమోరండం కూడా ఇవ్వని బీసీ పెద్దలు అని తెలంగాణ ప్రజల మనసుల్లో మెదులుతున్న అభిప్రాయం. కానీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రభంజనం అని పత్రికల్లో వచ్చిన కథనాలకు బీసీలు మొత్తం చల్లబడ్డాయి అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఎప్పుడు డెప్పుడా అని ఎదురు చూస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చాయి. అందులో మహిళాలు రాజాకీయంగా ముందుండాలని, మహిళా



సాధికారత సాదించాలంటే, రాజాకీయాల్లో రాణించాలనే ఉద్దేశంతో పురుషులకు సమానంగా రిజర్వేషన్ కల్పించాలని ఎన్నో ఉద్యమాలు కొనసాగించగా వారికి రాజాకీయ రిజర్వేషన్ లభించింది. కానీ ఏమి లాభం స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలుపొందిన మహిళాల భర్తలు,లేదా కుమారులు గ్రామాల్లో పెత్తనం చేలయించడంపై పలు విమర్శలు వస్తున్నాయి. సొంత భర్తలు భార్యలు చదివిన విద్యావంతులైనా సరే సంతకాలకే పరిమితం చేయడం పై పలువురు మహిళాలను రాజాకీయంగా గెలిచిన కూడా కుటుంబ సభ్యులే బయటకు రానివ్వకుండా, పెత్తనం చేలాయించడం మహిళలను అగౌరవ పరిచినట్లే అని మహిళా సంఘాలు అంటున్నారు.



## చైనా మంజాపై సంపూర్ణ నిషేధం

### ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ప్రజల భద్రతే లక్ష్యం, సంక్రాంతి నేపథ్యంలో ప్రత్యేక తనిఖీలు**


**మహబూబ్ నగర్ క్రైమ్ జనవరి06(జనం సాక్ష ):** పరిధిలో చైనా మంజా (నైలాన్/సింథటిక్ దారాలు)ను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి, ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యలు చేపట్టను న్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగిం చడమే కాకుండా, ప్రజలు, వాహనదారులు, పక్షలకు ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉన్నట్లు పేర్కొన్నారు. గతంలో చైనా మంజాతో ఉ

*మిగతా 9లో..*

### భూభారతి దరఖాస్తులను

## బైక్‌పై క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**గద్వాల నడిగడ్డ,జనవరి 6(జనం సాక్షి)** భూభారతి సమస్యల పరిష్కారం కోసం చేసుకున్న దరఖాస్తులను క్షత్రస్థాయిలో సమగ్రంగా విచారించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు. మంగళవారం కేటిదొడ్డి మండలం పాగుంట గ్రామ శివారులోని 103 సర్వే నంబర్‌లో భూభారతి కింద పట్టా భూములు నిషేధిత భూముల జాబితాలో ఉండటంతో ఏర్పడిన సమస్యపై దరఖాస్తు చేసుకున్న స్థానిక రైతులను కలెక్టర్ ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో దారి సరిగా లేకపోవడం వల్ల బైక్‌పై వ్యవసాయ భూముల్లోకి వెళ్లి క్షత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంబంధిత భూముల పూర్వ రికార్డులు, సర్వే వివరాలు, డాక్యుమెంట్లను సమగ్రంగా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నిషేధిత భూములపై వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్వపు రికార్డులు,సర్వే డాక్యుమెంట్లు,ఫీల్డ్ సర్వే ఆధారంగా పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును న్యాయపరమైన విధానంతో, పారదర్శకంగా,ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పరిష్కరించాలని స్పష్టం



చేశారు. అనంతరం కేటిదొడ్డి మండలం, కేటీదొడ్డి గ్రామంలోని 67 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్లి క్షత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తులో ఉన్న మిస్సింగ్ సర్వే నంబర్లను ఫీల్డ్‌లో స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు,భూ యజమానుల సమస్యలు, అభ్యంతరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమ ంలో తహసీల్దార్ హరికృష్ణ, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ అనుమతులకు సంపూర్ణ మద్దతు తెలుపండి

**– జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా**



**నారాయణపేట 06 జనవరి (జనంసాక్షి) :** మక్తల్ – నారాయణ పేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టుటకు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వ ర్యంలో కేంద్ర పర్యావరణ అనుమతుల కోసం ఈ నెల 8 తేదీన దామరగిద్ద తండా లో చేపట్టే ప్రజాభిప్రాయ సేకరణ లో జిల్లా వాసులందరూ పాల్గొని పార్టీలకు అతీతంగా పర్యావరణానికి ఎలాంటి నష్టం లేదు కావున వెంటనే కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు మంజూరు చేయాలని ప్రతి ఒక్కరు తమ అభిప్రాయం తెలుపాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జిల్లా రైతులకు సాగునీరు కేవలం ఈ ఎత్తిపోతల పథకం ద్వారా మాత్రమే సాధ్యం అని అన్నారు.కేంద్ర , రాష్ట్ర ప్రభు త్వాలు నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీటి కష్టాలు తీర్చడం కోసం మక్తల్ – నారాయణ పేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తి చేయాలని కోరారు.

# ఎంపి నిధులతో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ మంజూరు



**నారాయణపేట 06 జనవరి (జనంసాక్షి) :**
ఎంపీ డీకే అరుణ నారాయణపేట పట్టణం 1వ వార్డుకు మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ మంజూరు చేశారు. వార్డులో కమ్యూనిటీ హాల్ లేకపోవ డంతో మహిళా సంఘాలు, ఇతర వార్డు అత్య వసర అంశాలపై సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు మహిళలు ఇబ్బందులు పడ్డారు. ఈ మేరకు వార్డు మాజీ కౌన్సిలర్ అనూష రఘు ఆవిషయాన్ని ఎంపీ డీకే అరుణ దృష్టికి తీసుకవ చ్చారు.వెంటనే స్పందించిన ఎంపీ డీకే అరుణ ఒకటవ వార్డులో మల్టీపర్పస్ కమ్యూ నిటీ హాల్ మంజూరు చేశారు. దీంతో మంగళవారం వార్డులో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ అనూశా రఘు,వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గతంలో కేంద్ర పథ కంలో భాగంగా మహిళాభి వృద్ధి శిశు సంక్షమ శాఖ ద్వారా బాల సదనం, వయో వృద్ధుల గృహం వార్డులో ఏర్పాటు అయినా విషయాన్ని గుర్తు చేశారు.

## ఎన్నికల విధుల నుంచి మినహాయించాలి

**నారాయణపేట 06 జనవరి (జనంసాక్షి) :**
మున్సిపల్ ఎన్నికల విధుల నుండి ఇంటర్మీడియట్ ,పదవ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న వారిని మినహ యించాలని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. పిఆర్‌టియు టిఎస్ నారాయణపేట జిల్లా శాఖ, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌ల సంఘం ఏమేరకు ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో త్వర లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల విధుల నుండి ఇంట ర్మీడియట్ పబ్లిక్ పరీక్షల దృష్ట్యా అదేవిధంగా పదవ తరగతి పునఃశ్చరణ జరుగు తున్న దృష్ట్యా వారిని మినహాయించలని పిఆర్‌టి యుజిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి , ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి కోరారు. పిఆర్టియు నారాయణపేట మండల అధ్యక్షులు ఎం. రఘువీర్, జూనియర్ లెక్చరర్లు, పి రామ్ రెడ్డి,కృష్ణ పాల్గొన్నారు.



# నియమనిష్ఠలతో శివ దీక్ష చేపట్టాలి

**గురు స్వామి రాజ్ కుమార్**



**నారాయణపేట 06 జనవరి (జనంసాక్షి) :**
శ్రీశైల మల్లికార్జున స్వామి శివ మాలధారణ చేపట్టిన స్వాములు మాలధారణ నియ మనిష్ఠలతో చేపట్టాలని గురు స్వామి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం తెల్లవారు జామున నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో అన్ని శివాల యంలో శివలింగానికి అభిషేకముతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి మం గళహారతి చేశారు. అనంతరం గురుస్వాముల ఆధ్వర్యంలో 100 మందిశివ స్వాములు శివ మాలధారణ చేపట్టారు. అప్పంపల్లి షేర్న పల్లి తిరుమలాపురం తండా అప్పిరెడ్డిపల్లి నుంచి స్వాముల పెద్ద సంఖ్యలో వచ్చి మాల ధారణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురు స్వామి రాజ్ కుమార్ మాట్లాడుతూ శివమాల ధారణ చేపట్టిన స్వాములు మండల దీక్ష 51 రోజులు, 42రోజు కఠోర దీక్ష చేపట్టాలని అన్నారు. శివ మాల ధారణ చేపట్టడంతో జాజా పూర్ గ్రామంలో శివనా మ స్మరణతో మార్మోగుతోంది. మాలధారణ చేపట్టిన శివ స్వాములు నియమనిష్ఠలతో దీక్ష చేపట్టి శ్రీశైల మల్లికార్జున స్వామి సన్నిధికి ప్రతి ఏడాది పాదయాత్రన తరలి వెళ్తారు. గ్రామంలోని శివాలయంలో ప్రతినిత్యం శివుడికి అభిషేకం అలంకరణ చేపట్టి శివ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అంతేకా కుండా ప్రతి సంవత్స రం గురు స్వామి ఆశీస్సులతో శివ దీక్షను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ శివరాత్రి రోజున స్వామివారికి ఇరుము డిని సమర్పించి తమ కోరికల ను నెరవేర్చుకుంటున్నారని గురుస్వామి తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పాదయా త్రన స్వామి వారిని దర్శించు కోవడం జరుగుతుందని తెలిపారు ప్రతినిత్యం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హిస్తూ స్వామి వారి ఆశీస్సు లు శివమాలధరణ భక్తులు పొందుతున్నారని గురు స్వామి తెలిపారు ఈ కార్య క్రమంలో శివ గురు స్వాము లు శివ స్వాములు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించి ప్రమాదాలు అరికట్టాలి

**మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ వాసుదేవరావు**

**పెబ్బేరు06 జనవరి (జనంసాక్షి) :**
రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం పెబ్బేరు మండల పరిధిలోని వై శాఖాపూర్ ప్రగతి విద్యాల యంలో మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ వాసుదేవరావు అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రైవర్లు వీటన్నింటికి దూరంగా ఉండి, జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు. కార్లు నడిపేవాళ్ళు విధిగా సీటు బెల్ట్ ధరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఆయన చెప్పారు. ముఖ్యంగా స్కూల్ బస్సులు ఫిట్ నెస్ విషయంలో రాజీపడకూ డదన్నారు. ఈ సందర్భంగా పిల్లలు, స్కూల్ సిబ్బంది, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ భీంసాగర్,సిబ్బంది మరియు గ్రామ ఉపసర్పంచ్, తిరుపతయ్య మాజీ ఎంపిటిసి సత్యంసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన బిజెపి నాయకులు బోల్గం దివాకర్ గౌడ్

**కల్వకుర్తి 06 జనవరి (జనంసాక్షి ) :** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను బోల్గం దివాకర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే స్థానిక ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల్లో యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్ర మాల వివరా లు ప్రజల్లోకి క్షత్ర స్థాయిలో తీసుకెళ్ళాలి అని సూచించారు అని దివాకర్ గౌడ్ తెలిపారు.



# పెబ్బేరు ఎస్ఐపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

**ఎంక్వైరీ చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశం**

**పెబ్బేరు 06 జనవరి (జనంసాక్షి) :**
తన అనుమతి లేకుండా, తనకు తెలియకుండా తన సర్టిఫికెట్లను వాడుకొని ఛీటింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేదు సోమవారం బాధితులు పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డిపై జిల్లా ఎస్పీ సునీత రెడ్డి కి ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా పనిచేస్తున్న నవీన్ కుమార్ 2017 సంవత్సరంలో ఇదే కాలేజీలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న మరో మహిళా లెక్చరర్‌ను డిస్టెన్స్ పీజీ కోర్సు చేయిస్తానని నమ్మబలికాడు. అడ్మీషన్ కోసమని అన్నిసర్టిఫికెట్ల జీరాక్స్ లతో పాటు రూ.3500 ఫీజును తీసుకున్నాడు. ఆ తర్వాత డిస్టెన్స్ అడ్మీషన్ ప్రాసెస్ లో ఉందంటూ కాలయాపన చేసి ఎలాంటి రసీదు కాని, ఐడీ కార్డు ను ఇవ్వలేదు. ఆ సమయంలో పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీకి రెగ్యులర్ లెక్చరర్ రావడంతో సదరు మహిళా గెస్ట్ లెక్చరర్ అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆ తర్వాత ఆమె నాగర్ కర్నూల్ జిల్లాలో ఇతర ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గెస్ట్ లెక్చరర్ గా పనిచేస్తు వచ్చింది. 2025 డిసెంబర్ నెలలో ప్రభుత్వం ఇంటర్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను పరిశీలించగా ఆ మహిళా లెక్చరర్ వివరాలు రెండు జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్నట్లు బయటపడింది. దీంతో తాను పనిచేయకుండా పనిచేసినట్లు వచ్చిన కాలేజీ వివరాలను పరిశీలించగా మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కాలేజీ గా తేలింది. తనకు సంభందం లేని కాలేజీకి తన వివరాలు ఎలా వెళ్లాయని ఆరా తీయగా పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పనిచేస్తున్న లెక్చరర్ నవీన్ కుమార్ తన స్నేహితుడు వెంకటేశ్వర్లు కు సర్టిఫికెట్లు ఇచ్చినట్లు బయటపడింది. డిస్టెన్స్ పీజీ అడ్మీషన్ కోసం సర్టిఫికెట్లు తీసుకొని శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కాలేజీ లో పనిచేస్తున్నట్లు ఇంటర్ బోర్డుకు సమర్పించినట్లు తేలడంతో బాధితురాలు ఈ నెల 31న పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి నవీన్ కుమార్‌కు ఫోన్ చేయగా బాధితురాలు తనకు సర్టిఫికెట్లు ఇచ్చిన విషయం వాస్తవమేనని, ఆ సర్టిఫికెట్లను తన స్నేహితుడు వెంకటేశ్వర్లు ఇచ్చినట్లు ఎస్ఐ ముందు అంగీకరించాడు. దీంతో ఎస్ఐ వెంటనే పూర్తి సమాచారం, ఆధారాలతో నవీన్ కుమార్, అతని స్నేహితుడు వెంకటేశ్వర్లు పెబ్బేరు పోలీస్ స్టేషన్ రావాలని ఆదేశించాడు. ఆ తర్వాత వారు పెబ్బేరు పోలీస్ స్టేషన్ కు వచ్చినా ఫిర్యాదు దారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారు చెప్పిన విషయాలను విని వారు ఇచ్చిన రెండు పేపర్లను తీసుకొని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పంపించారు. దీంతో తన సర్టిఫికెట్లను 2017 నుంచి తన అనుమతి లేకుండా వాడుకొని ఛీటింగ్ చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎస్ఐ పంపించడం పై మంగళవారం జిల్లా ఎస్పీ సుజాత రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన జిల్లా ఎస్పీ పెబ్బేరు ఎస్ఐ తో ఫోన్ లో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంలో మరో సారి ఎంక్వైరీ చేయాలని పెబ్బేరు ఎస్ఐ ని ఆదేశించారు. ఎలాంటి అనుమతి లేకుండా సర్టిఫికెట్ల జీరాక్స్ లను వాడుకున్న నవీన్ కుమార్, అతని స్నేహితుడు వెంకటేశ్వర్లు, శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కాలేజీ పై ఇంటర్ బోర్డు కు సైతం ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ బాధితురాలికి సూచించింది.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**మహమ్మదాబాద్ / గండీడ్, జనవరి 6 జనంసాక్షి:** గండీడ్ మండలంలోని అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి 1000 /వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుండాల చెన్నయ్య, మాజీ ఎంపిటిసి కప్లాపూర్ ఆశన్న,మాజీ జెడ్పిటిసి జంగల వెంకటయ్య, బోరు కృష్ణయ్య నాయకులు పాల్గొన్నారు.



# పట్టణ భూములకు డిజిటల్ రక్షణ

## జడ్చర్లలో నక్ష సర్వే ప్రారంభం



**జడ్చర్ల, 06 జనవరి (జనంసాక్షి) :** పట్టణ ప్రాంతాల్లో నెలకొంటున్న భూవివాదాలకు చరమ గీతం పాడెందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన నక్ష సర్వేను మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో నిర్వహించారు. భూ రికార్డుల ఆధునీకరణ లక్ష్యంగా సాగుతున్న ఈ సర్వే పట్టణ వాసుల ఆస్తి హక్కులకు పూర్తి భద్రత కల్పిస్తుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు 9వ వార్డులో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, ఏడి సర్వేయర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆస్తికి సంబంధించిన మ్యాప్ లో ఇకపై డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటాయని, ఆస్తి సరిహద్దులను ఎవరు మార్చలేరన్నారు. నక్ష సర్వే పూర్తి అయితే మున్సిపల్ శాఖకు ఆస్తుల గుర్తింపు సౌలభతరం అవుతుందని దీనివల్ల పన్నుల వసూళ్ల క్రమ బద్దీ కరించబడతాయన్నారు. సర్వే అనేది కేవలం భూమి కొలతలే కాకుండా, సామాన్యుడి ఆస్తికి డిజిటల్ రక్షణ లభిస్తుందని, ప్రతి ఆస్తికి ఒక యూనిక్ ఐడెంటిటీ లభిస్తుందని అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో దాదాపు నాలుగు నెలల పాటు సర్వే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు చైతన్య చౌహాన్, కుమ్మరి రాజు, మండల సర్వేయర్ సాయిరాం, నక్ష సర్వే బృందం తదితరులు పాల్గొన్నారు. అలాగే 3, 4వ వార్డులలో జరుగుతున్న శానిటైజేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని కమీషనర్, చైర్ పర్సన్ పరిశీలించారు. సరస్వతి నగర్ కాలనీలో 10 శాతం భూములను గుర్తించి శుభ్రపరచి ఫెన్సింగ్ వేయించారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- పారిశుద్ధ్య పనులు చేపట్టిన సర్పంచ్ కదిరె శేఖర్

**ఊర్కొండ 06 జనవరి (జనంసాక్షి) :** గ్రామంలోని సమస్యల పరిష్కారానికి నిరంతరము కృషి చేస్తానని జకినాలపల్లి సర్పంచ్ కదిరె శేఖర్ యాదవ్ తెలిపారు. మంగళవారం నాడు గ్రామ కార్యదర్శి ముస్తఫాతో కలిసి పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలు ఆశీర్వదించి తనని గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తాను గ్రామ ప్రజలకు మాట ఇచ్చానని దాన్ని నెరవేర్చేందుకు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని , గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టానని అందుకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు, గ్రామ పంచాయతీకి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉందని అంతవరకు ప్రజలు ఇబ్బందులు పడవ వద్దని ఉద్దేశంతో తన సొంత నిధులను వెచ్చించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడటం కోసం, మురుగు కాల్వలను శుభ్రం చేయడం, చెత్తాచెదారం తొలగించడం వంటి పనులను చేపట్టామని ఇది ప్రజల ఆరోగ్యం, గ్రామ అభివృద్ధికి కీలకమైన పని అని వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజశేఖర్, వార్డు సభ్యులు వెంకటేష్,మణిపాల్ , గ్రామ పంచాయతీ సిబ్బంది, మాజీ ఉప సర్పంచ్ రామస్వామి, పోలే యాదయ్య ,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పార్వతీదేవి తనయుడి దర్శనం కోసం భక్తులు బారులు

భక్తజనంతో శోభిల్లిన రేజింతల్ శ్రీ సిద్ధి వినాయక క్షేత్రం
పాదయాత్రగా తరలివచ్చి చందన వదనుడి దర్శనం



**న్యాల్ కల్, 06 జనవరి (జనంసాక్షి):** ఉమ్మడి రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద స్వయంభూ క్షేత్రంగా కొలువుదీరి.. మహా క్షేత్రంగా విరాజిల్లుతున్న పార్వతీదేవి తనయుడు శ్రీ సిద్ధి వినా యకుని క్షేత్రం భక్త జనంతో శోభిల్లింది. కంచి కామకోటి పీఠం, ఆలయ ట్రస్ట్ మండలి, భక్తజనంతో దినదినాభివృద్ధి చెందుతూ.. భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ.. ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న స్వయంభూను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ గ్రామ శివారులో రెండున్నర శతాబ్దాల క్రితం చందన వదనుడిగా వెలిసిన గణనాథున్ని వేలాది భక్తులు పాదయాత్రగా తరలివచ్చి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

**అంగారక చతుర్థి పర్వదినంతో..**

ప్రతి నెల పౌర్ణమి అనంతరం నాలుగవ రోజున సంకష్టహర చతుర్థిగా, ప్రత్యేకంగా మంగళవారం మాత్రమే వచ్చే చతుర్థి పర్వదినాన్ని.. (అంగారక చతుర్థిగా భక్తులు ప్రత్యేకంగా దర్శించుకుంటారు. గత రెండున్నర శతాబ్దాల కాలంగా.. చతుర్థి, అంగారక చతుర్థి వేడుకలు కొనసాగుతూనే ఉన్నాయి. పర్వదినం శుభ సందర్భంగా ఆలయ ప్రధాన వేద పండితులు, భక్తమండలి తెల్లవారు జామున్నే చందన వదనుడిని కనుల విందుగా ముస్తాబు చేశారు. పచ్చని కారక, చందనం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

**పాదయాత్రగా భక్తజనం..**

శ్రీ సిద్ధి వినాయకున్ని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాదయాత్రగా తరలివచ్చారు. కర్ణాటకలోని బీదర్, సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాలకు చెందిన భక్తులు దాదాపు 35-40 కిలో మీటర్ల మేర పాదయాత్రగా తరలివచ్చారు. భక్తుల దర్శనం కోసం ట్రస్టు నిర్వాహక భక్తులు ప్రత్యేక, శీఘ్ర, ఉచిత దర్శ నాలను ఏర్పాటు చేశారు. అనంతరం మహాప్రసాదాన్ని అందజేశారు. పలువురు స్వయంభూ భక్తులు పాదయాత్రగా తరలివచ్చిన వారికి తాగునీరు, అల్పాహారం, తదితరాలను అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా స్థానిక పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.

## మీ వార్డులలో క్యాండేట్‌లను మీరే డిసైడ్ చేసుకోండి



### సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగారాలి
### మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం లో కార్యకర్తలు, నాయకులకు జగ్గారెడ్డి దిశా నిర్దేశం


**సంగారెడ్డి టౌన్ 06 జనవరి (జనంసాక్షి ) :** సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐసి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మూడు సంవత్సరాలు మనం అధికారంలో ఉంటాం, మరో ఐదేళ్ల అధికారంలో తీసుకురావడానికి పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. మీ వార్డ్‌లలో క్యాండేట్‌లను మీరే డిసైడ్ చేసుకోండి అన్నారు. రిజర్వేషన్‌లకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌లుగా పోటీ చేసి గెలిచిన వారు, ఓడిపోయిన వారు పూర్తి బాధ్యత తీసుకొని బీసీ ఉన్న వార్డ్‌లు, ఎస్సీ అయిన, ఎస్సీ ఉన్న వార్డ్ లు బీసీ అయిన అంతకుముందు ఆ వార్డుల్లో పోటీ చేసినా, గెలిచిన వారు బాధ్యత తీసుకోండన్నారు. కొత్తగా పార్టీలో వచ్చిన వారికి కౌన్సిలర్ టికెట్ ఇవ్వం.. పది సంవత్సరాలు అధికారంలో లేనప్పుడు పార్టీలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.



## చికెన్ షాపులు తొలగించాలని వినతి



**నారాయణపేట జిల్లా బ్యూరో06 జనవరి (జనంసాక్షి ) :** నారాయణపేట మండలం, సింగారం గ్రామం మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నాగిరెడ్డికి వ్యాపారస్తులు, ఇంటి యజమానులు కలిసి చౌరస్తాలోని చికెన్ షాపులు తొలగించాలని వినతిపత్రం అందజేశారు. సింగారం చౌరస్తాలో వెలసిన చికెన్ విక్రయదారులు ఏలాంటి నిబంధనలు పాటించకుండా



అపరిశుభ్రత మధ్య మాంసం విక్రయిస్తున్నారని, వ్యర్థాలను, చెత్తను జనసంచార ప్రదేశాల్లో వేస్తున్నారని, దుర్గంధమైన వాసనతో ఇబ్బందులు పడుతున్నమని, దీంతో అక్కడి వారు రోగాల బారిన పడే అవకాశం ఉందని, చికెన్ షాపుల యాజమానులు మాంస వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయడంతో కుక్కలు నోట్లో కరుచుకొని వచ్చి ఇండ్ల ముందు వేస్తున్నాయని, ఇదే విషయాన్ని మాంసం విక్రయదారులతో చెప్పితే గొడవలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చికెన్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఇంటి యజమానులు కోరారు. రెండు మూడు రోజుల్లో మాంసం విక్రయదారులతో సమావేశం నిర్వహించి వారికి తగు హెచ్చరికలు, సూచనలు చేస్తామని సర్పంచ్ నాగిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జీపీఏ విజయకుమార్, మాజీ ఉపసర్పంచ్ సిద్దప్ప, నాగరాజు, మల్లేష్, రవికుమార్, తిమ్మారెడ్డి, భీంరెడ్డి, రమేష్, సంతోష్ నాయక్, జనార్దన్ గౌడ్, భరత్ కుమార్, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.





## ప్రజాబాటలో... ఏడి. రమణ రెడ్డి

**చిలప్ చేడ్, 06 జనవరి (జనంసాక్షి ) :**
మండలంలోని అజ్జమర్రి గ్రామంలో మంగళవారం నాడు ప్రజాబట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పర్యటిస్తూ విద్యుత్ సమస్యలను పరిశీలించిన ఏడి రమణరెడ్డి.ఆయన మాట్లాడుతూ గ్రామంలో సింగిల్ ఫేస్ 25 కె.వి రెండు ట్రాన్స్ఫార్మర్లు. 15 విద్యుత్ స్తంభాలు వీటితోపాటు విద్యుత్ సమస్యలు ఎటువంటి ఉన్న అతి త్వరలోనే పరిష్కరిస్తామని గ్రామంలో ప్రధానంగా గ్రామానికి ఇరువైపులా ఉన్న 11 కేవిని అతి త్వరలోనే ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని దీనికి సంబంధించి గ్రామ ప్రజలు కూడా సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యశోద బిక్షపతి, ఎఈ రాకేష్, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి, సబ్ ఇంజనీర్ సల్మాన్ ఖాన్ లైన్మెన్ గణేష్, గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చర్యలు




**చిలప్ చేడ్, 06 జనవరి (జనంసాక్షి) :**
మండలంలోని అజ్జమర్రి గ్రామంలో మంగళవారం నాడు జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశువైద్య అలాగే పశుసంవర్ధక శాఖ వారి సహకారంతో ఉచిత పశువైద్య శిబిరాని గ్రామ సర్పంచ్ యశోద బిక్షపతి ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాన్ని పాడి రైతులకు గ్రామ ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చిలప్ చేడ్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడి కట్టేలా చూసుకోవాలన్నారు లేగ దూడలకు నటల నివారణ ముందు తాగించుకోవాలని పాడి రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఎ ఆకుల గట్టయ్య వి ఏ ఎస్ యాదయ్య మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి గోపాల మిత్రులు విజయకుమార్, సంగారెడ్డి,సిబ్బంది శంకర్ గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయకుడి సేవలో సీఐ దంపతులు

**న్యాల్ కల్, 06 జనవరి (జనంసాక్షి ) :**
భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ స్వయంభుగా వెలసిన శ్రీ వరసిద్ధి వినాయకున్ని సీఐ, మండలం మాజీ జెడ్పిటీసీ దంపతులు దర్శించుకున్నారు. న్యాల్ కల్ మండలం, హద్నూర్ గ్రామ శివారులో స్వయంభూగా వెలసిన శ్రీ వరసిద్ధి వినాయకునికి మంగళవారం అంగారక చతుర్థి పర్వదినం సందర్భంగా జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హణమంతు, మాజీ జెడ్పిటీసీ కే.శారదా - భాస్కర్ రెడ్డి దంపతులు, గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతినెల పౌర్ణమి తర్వాత వచ్చే నాలుగవ రోజున సంకష్టహర చతుర్థిగా.. ప్రత్యేకంగా మంగళవారం మాత్రమే వచ్చే చతుర్తుని అంగారక చతుర్థిగా భక్తులు శతాబ్దాల కాలంగా దర్శించుకుంటారు. ఈ మేరకు తెల్లవారు జామున్నె ఆలయ ప్రధాన వేద పండితుడి మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చెందిన భక్తులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. పలువురు భక్తులు పాదయాత్రగా తరలివచ్చి దర్శించుకున్నారు.



# కబ్జాదారులపై చర్యలు ఏవి ?

**పురాతన కట్టడాలు,వక్ఫ్ బోర్డు,ప్రభుత్వ భూములను రక్షంచాలంటూ.. ప్రజా సంఘాల నిరసనా**

**గద్వాల టౌన్ 06 జనవరి (జనంసాక్షి ) :**
మంగళవారం గద్వాల పట్టణంలోని పురాతన కట్టడాలను,దర్గా వక్ఫ్,ప్రభుత్వ భూములను రక్షంచాలని ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో ముఖ్యంగా రాజుల నాటి కొత్త బావిని పూడ్చి కమర్షియల్ కాంప్లెక్స్ గా మార్చే ప్రయత్నాలను ప్రజా సంఘాలు అడ్డుకున్న... ఇప్పటివరకు కబ్జాదారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మంగళ వారం ఉదయం నుండి కొత్త బావి దగ్గర ప్రజా సంఘాల నాయకులు పట్టణ ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

కొత్త బావితో పాటు గద్వాల పట్టణంలోని అన్ని పురాతన కట్టడాలు మరియు ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికా కుండా చూడాలని కోటను పునరుద్ధరించాలని పట్టణంలోని ఈద్గా స్థలాలు వక్ఫ్ బోర్డు భూములను కాపాడాలని అలనాటి రాజుల కాలంలో అతి



సుందరమైన పురాతన కట్టడాలను పరిరక్షంచాలని కబ్జాదారుల నుండి ఆక్రమణకు గురికాకుండా చూడాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర ప్రభాకర్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నాగన్న, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కురువ పల్లయ్య,ఆవాజ్ రాష్ట్ర నాయకులు అతిక్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థి

**నంగునూరు, 06 జనవరి (జనంసాక్షి ) :**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి బానోతు ఈశ్వరి జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయింది. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్ కుమార్ వద్ద సాఫ్ట్ బాల్ క్రీడలో మెళకువలు నేర్చుకున్న ఈశ్వరి పాఠశాల,మండల జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. తొమ్మిదవ తరగతి చదువుతున్న ఈశ్వరికి క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మదాసు రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్ కుమార్ తో పాటు, ఇతర ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. సాఫ్ట్ బాల్ క్రీడలో శిక్షణ పొందిన ఈశ్వరి నవంబర్ నెలలో జరిగిన పాఠశాల, మండల స్థాయి సాఫ్ట్ పోటీల్లో



మొదటి స్థానంలో నిలిచింది. డిసెంబర్ లో జరిగిన జిల్లా, జోనల్ స్థాయి టోర్నమెంట్లలోను మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయింది. డిసెంబర్ 24 వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మనోహరా బాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో సెలెక్టర్లు బానోతు ఈశ్వరిని జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు హర్యానాలో జరిగే సబ్ జూనియర్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ఈశ్వరి పాల్గొంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసు రమేశ్ తెలిపారు. జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ఈశ్వరితో పాటు, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్ కుమార్ ను గట్లమల్యాల సర్పంచ్ ఇంగ నరేశ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సరోజని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# మెదక్ అభివృద్ధియే ఎమ్మెల్యే విజన్



**ఎమ్మెల్యే విజ్ఞప్తి కి సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన**

**మున్సిపాలిటీకి రూ 84.24 కోట్ల రిలీజ్ చేసిన సీఎం**

**రెండు మూడు రోజుల్లో జీవో రిలీజ్**

**గత పాలకులు అభివృద్ధి పేరిట కాగితాలే ఇచ్చారు**

**మెదక్ రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషిచేస్తున్నారు**

**మెదక్ ను ఏడ్యూకేషన్ హాబ్ గా తీర్చిదిద్దుతాం**

**సీఎం రేవంత్, ఎమ్మెల్యే రోహిత్ రావు లకు కృతజ్ఞతలు స్పష్టం చేసిన కాంగ్రెస్ నేతలు**

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 6 (జనం సాక్షి):**
మెదక్ నియోజకవర్గ అభివృద్ధియే ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు విజన్ అని,ఎమ్మెల్యే కృషి తో మెదక్ పట్టణాన్ని సుందరనందన వనంగా తీర్చిదిద్దుతామని మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ తెలిపారు. మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో వారు మాట్లాడారు. యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి మెదక్ అభివృద్ధి కి నిధులు కోరరాని, సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి రూ 84.24కోట్లు రిలీజ్ చేశారని, రెండు మూడు రోజుల్లో జీవో వస్తుందని త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారు గత సర్కార్ అప్పులు చేసినప్పటికి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని తెలిపారు. గత పాలకులు పిట్లం చెరువు ను మినీ ట్యాంక్ బండ్ చేస్తామని చెప్పి ఎక్కడిపనులు అక్కడే ఆపేసి వెళ్లిపోయారని విమర్శించారు.

పట్టణంలో కల్వర్టులు నిర్మించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమాయ్యారన్నారు. అభివృద్ధి పేరిట గత సర్కార్ కాగితాలు మాత్రమే రిలీజ్ చేసిందని, తాము మాటల్లో కాదు చేతల్లో పనులు చేసి చూపిస్తున్నామన్నారు.సీఎం మంజూరు చేసిన రూ 84.24 కోట్లు తోప్రతి వార్డులో రూ 2 కోట్ల తో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు.
సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి లకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా అప్పగించినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి మొక్కవోని దైర్యంతో ముందుకు సాగుతూ తెలంగాణ ను అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. మెదక్ పట్టణానికి ఎన్ని నిదులైన ఇవ్వడానికి సీఎం సిద్ధంగా ఉన్నారని,ఎమ్మెల్యే నిధుల కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.మెదక్ లో రెండు కేబుల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.
పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ వచ్చాయాంటే ఎమ్మెల్యే కృషి ఉందన్నారు.ఇంకా ఎన్నో షాపింగ్ మాల్స్ వచ్చేందుకు రెడీగా ఉన్నాయన్నారు. రూ 33కోట్లతో చర్చిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రూ 50 కోట్లతో పట్టణంలోని ఆయా వార్డుల్లో పనులు జరుగుతున్నాయన్నారు.
పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతా రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరి ఆంజనేయులు, ముత్యం గౌడ్,బొజ్జ పవన్ తాహేర్ ఆలీ, గాడి రమేష్, దయా సాగర్, నితీష్, ఉమర్,దేవులా, ప్రవీణ్, నాగరాజు,అమిర్, బాలరాజ్ యాదవ్, స్వరూప, చింతల శ్రీను, ముజాంబిల్, మైసన్ ఉన్నారు.

## మాంసాహారానికి స్వస్తి..

# ఆరోగ్య జీవనానికి బాటలు..







**జిడ్చర్ల, జనవరి 6 (జనంసాక్షి):**
పట్టణాల్లో, గ్రామాలలో ఆదివారం మాంసం మార్కెట్లు కిటకిటలాడు తుంటాయి. ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నది మెజారిటీ ప్రజల సెంటిమెంట్. అయితే మారుతున్న కాలంతో పాటు ఆరోగ్య స్పృహ పెరుగుతున్న నేపథ్య లో చాలామంది ఇప్పుడు మీట్‌లెస్ సండే వైపు మొగ్గు చూపుతున్నారు. ఆదివారం సెలవు రోజున మాంసాహారానికి స్వస్తి పల కడం వల్ల కలిగే లాభాలపై ప్రత్యేక విశ్లేషణ.

**జీర్ణవ్యవస్థకు సెలవు ఎప్పుడు:**
మనం వారమంతా రకరకాల పనులతో అలసిపోతాం. మన శరీరానికి విశ్రాంతి ఇవ్వడానికి ఆదివారం సెలవు తీసుకుంటాం. కానీ, అదే రోజున భారీగా మాంసాహారం తీసుకోవడం వల్ల మన లోపల ఉండే జీర్ణవ్యవస్థకు రెట్టింపు పని భారం అవుతుంది. సాధారణంగా మాంసం పూర్తిగా జీర్ణం కావడానికి 24 నుండి 48 గంటల సమయం పడుతుంది. దీనివల్ల ఆదివారం రాత్రి నిద్ర సరిగ్గా పట్టకపోవడం, సోమవారం ఉదయం లేవగానే ఒళ్లు నొప్పులు, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఆదివారం నాడు తేలికపాటి శాకాహారం తీసుకోవడం వల్ల జీర్ణకోశానికి నిజమైన విశ్రాంతి లభిస్తుంది.

**సాత్విక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం:**
వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం మాంసాహారాన్ని తక్కువగా తీసుకోవడం వల్ల, సాత్విక ఆహారంతో అద్భుతమైన సంపూర్ణ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

**సాత్విక ఆహారం గుండెకు మేలు:**
మాంసాహారంలోని అధిక కొవ్వు రక్తనాళాల్లో పూడికలకు కారణమవుతుంది. ఆదివారం మాంసాహారం తీసుకోకుండా, మిగతా రోజుల్లో మాంసాహారం అతి తక్కువ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

**రోగ నిరోధక శక్తి పెంపు:**
శాకాహారంలో, పండ్లల్లో ఉండే పీచు పదార్థం, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపి, రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

**బరువు నియంత్రణ:**
మనం చేసే భారీ మాంసాహారం విందుల వల్ల పెరిగే అధిక బరువును నియంత్రించడానికి శాకాహారం ఒక చక్కని మార్గం.

**ఆధ్యాత్మిక, మానసిక ప్రశాంతత:**
భారతీయ సంస్కృతిలో ఆదివారం సూర్య భగవానుడికి ప్రీతికరమైన రోజు. సూర్యుడు ఆరోగ్య ప్రదాత. ఈ రోజున సాత్విక ఆహారం తీసుకోవడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, రాజస గుణాలు తగ్గి సహనం పెరుగుతుందని పెద్దలు చెబుతుంటారు. కొత్త వారం ప్రారంభానికి ముందు మన మెదడును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ఇది ఎంతో దోహదపడుతుంది.

**సమయం, ఆర్థిక పొదుపు:**
ఆదివారం మాంసం మార్కెట్ల వద్ద ఉండే రద్దీ, గంటల తరబడి వేచి ఉండటం వల్ల విలువైన సమయం వృథా అవుతుంది. మాంసాహారంపై పెట్టే ఖర్చు ఎక్కువే. ఆదివారం మాంసాహారానికి స్వస్తి పలికితే, ఆ సమయాన్ని కుటుంబ సభ్యులతో సరదాగా గడపవచ్చు. ఇది కేవలం ఆరోగ్యానికే కాదు, జేబుకు కూడా మేలు చేస్తుంది.

**మన ఆరోగ్యం, మన చేతుల్లో:**
ఆరోగ్యం అనేది మన చేతుల్లోనే ఉంది. రుచి కోసం ఒక పూట చేసే మాంసాహారం విందు కంటే, జీవితాంతం ఉండే ఆరోగ్యమే మిన్న. ఆదివారం మాంసాహారాన్ని తీసుకోకుండా, మిగతా రోజుల్లో కూడా తగ్గించి, తాజా కూరగాయలు, ఆకుకూరలతో కూడిన సాత్విక భోజనాన్ని స్వీకరించడం వలన మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుంది.

---

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్‌గా జూలూరు రమేష్ బాబు

**కల్వకుర్తి 06 జనవరి (జనంసాక్షి) :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ సర్వీసెస్‌గా జూలూరు రమేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు నుండి నియామక పత్రం



అందుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న వాసవి క్లబ్ సేవలను బలోపేతం చేసి మరిన్ని సేవా కార్యక్ర మాలు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాలకు సేవలు అందించే విధంగా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతామన్నారు. వివిధ దేశాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలలో సేవలు కొనసాగుతున్నవి అని చెప్పారు. ఎన్నో అవార్డులు సాధించి సేవలకు వన్నెతెచ్చిన ఘనత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ది అని ఆయన అన్నారు. సైనికుల సంక్షేమ నిధి కోసం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మకు రూ. 25 లక్షల చెక్కు అందించామన్నారు.ఈ సంవత్సరం నూతన అధ్యక్షుని ఆధ్వర్యంలో విభిన్న కార్యక్రమాలు చేపట్టి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లి మరిన్ని అవార్డులు సాధించే దిశగా ప్రణాళిక ప్రకారం పని చేస్తామని జూలూరు రమేష్ బాబు రాజేశ్వరి దంపతులు తెలిపారు. రమేష్ బాబు దంపతులను పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చైనా మంజాపై సంపూర్ణ నిషేధం

గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, కొన్నిసార్లు గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడిన ఘటనలు నమోదయ్యాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ప్రమాదాల నివారణ కోసమే చైనా మంజాపై సంపూర్ణ నిషేధం విధించబడిందని వివరించారు. చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం చేసిన వారిపై పర్యావరణ పరిరక్షణ చట్టం1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మంజాను పూర్తిగా దూరంగా ఉంచి, సాధారణ దారాలతో మాత్రమే గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో తప్పనిసరిగా కరెంట్ స్తంభాలకు దూరంగా, మైదానాలు వంటి సురక్షితమైన ప్రదేశాల్లోనే ఎగురవేయాలని సూచించారు. అలాగే బిల్డింగులపై నుంచి గాలిపటాలు ఎగురవేసే వారు తగిన భద్రతా చర్యలు పాటించి అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే డయల్‌100 కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ ప్రజలను కోరారు.

---



## మండల ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడుగా శింగి రామ్ రెడ్డి

**తూప్రాన్ 06 జనవరి (జనంసాక్షి) :**
మనోహరబాద్ మండల ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడుగా శింగిరామ్ రెడ్డి ఉప అధ్యక్షులుగా రంగయ్యపల్లి ఉప సర్పంచ్ భాను యాదవ్‌ను మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో మంగళవారం నాడు ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచుల సమస్యల కోసం కృషి చేస్తున్నని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్లు ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన గోపాల్పేట్ సర్పంచ్ కర్రోల స్వప్న



**రేవల్లి, జనవరి 06 (జనంసాక్షి)**
గోపాల్ పేట్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గోపాల్ పేట సర్పంచ్ కర్రోళ్ల స్వప్న ఆకస్మిక తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం పథకాన్ని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని స్కూల్ యాజమాన్యానికి తెలియజేశారు.

## బిజెపిలోకి చంద్రయాన్ పల్లి యువ నాయకులు

**చారకొండ, 06 జనవరి (జనంసాక్షి) :** .మండల పరిధిలోని చంద్రాన్ పల్లి గ్రామ యువ నాయకులు కేంద్రం హోంశాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బాధగాని శేఖర్ గౌడ్, బాధగోని నాగార్జున గౌడ్ కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రతి యువకుడు సైనికుడిలా పనిచేసి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని ఆయన అన్నారు. చారకొండ బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండల్, సీనియర్ నాయకులు సతీష్ కుమార్,గ్రామ బూత్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్,జర్నల్ సెక్రటరీ నరేష్,నరేందర్ తదితరులు ఉన్నారు.





## చొక్కన్నపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**- వార్డు సభ్యులు - గోపిరెడ్డి రాఘవ రెడ్డి**

**వెల్దండ జనవరి 06 (జనంసాక్షి) :** వెల్దండ గ్రామ పంచాయతీ లోని గల 14 వ వార్డు అయన చొక్కన్నపల్లి గ్రామంలో వార్డు సభ్యులు గోపిరెడ్డి రాఘవ రెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం చేపట్టడం జరిగింది. ఊరిలో ఉన్న మొత్తం పిచ్చి మొక్కలు, గుంతల రోడ్లను పూడ్చి వేయించడం జరిగింది. అంతే కాకుండా ప్రజలు నా పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని గోపిరెడ్డి రాఘవ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరి,9 వ వార్డు మెంబర్ ముదిగొండ రమేష్,మాజీ ఎంపిటిసి జిల్లెల్ల జంగయ్య, మోహన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శశిధర్ రెడ్డి,పర్వత్ రెడ్డి,తిరుపతి రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,నారాయణ,నరసింహ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సర్టిఫికెట్ వెరిఫికేషన్



**మల్దకల్ జనవరి 06 (జనంసాక్షి) :** మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో మంగళవారంఆర్థిక పున రావాస పథకం కింద దివ్యాంగులకు లోన్లు మంజూరు చేసే విషయంపై వారి యొక్క సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, సూపర్వైజర్ వాసంతి, ఆధ్వర్యంలో తనిఖీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం ఇటీవల దివ్యాంగుల కోసం ఆర్థిక పునరావసం పథకం కింద నోటిఫికేషన్ జారీ చేసింది.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- ఎం వి ఐ అశోక్ కుమార్, ఎస్సై కృష్ణదేవ**

**ఊర్కొండ జనవరి 06, (జనం సాక్షి)**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని రహదారి భద్రత గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఎం వి ఐ అశోక్ కుమార్ సూచించారు. మంగళవారం ఊరుకొండ మండల కేంద్రంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పాల్గొని వాహనాదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. వాహనాదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఎంవిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ వాహనాదారులు సీటుబెల్టు, హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు.మద్యం తాగి, నియమాలు ఉల్లంఘించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకో వద్దన్నారు. ఈ నెల 1 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, వాహనదారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ముసాయిదా ఓటరు జాబితాపై అఖిలపక్ష సమావేశం



**మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 05 (జనం సాక్షి):** మున్సిపల్ వార్డుల వారీగా ఈనెల 1న ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా పై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల్లో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాపై మహబూబ్ నగర్ నగరపాలక సంస్థలో 144,భూత్పూర్ మున్సిపాలిటీలో 88,దేవరకద్ర మున్సిపాలిటీలో 9 అభ్యంతరాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా ఒక వార్డులో ఉన్న ఓటర్లు మరో వార్డులో రావడం, కుటుంబ సభ్యులకు వేరువేరు పోలింగ్ కేంద్రాలలో ఓట్లు రావడం, ఒక కాలనీ ఓటర్లు రెండు మూడు పోలింగ్ కేంద్రాలలో ఉండడం వంటి వాటిపై అభ్యంతరాలు ఉన్నట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపారు. వార్డువారిగా ప్రచురించిన ఓటరు జాబితా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పునః పరిశీలన చేస్తున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ తెలియజేశారు. వీటన్నిటిని ఈ నెల 9 లోపు పరిశీలించి 10న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, అంతలోపు ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు తెలియజేయాలని కోరారు. అక్టోబర్ 1, 2025 ఆధారంగా ఓటరు జాబితాలో అప్డేట్ అయిన వాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీని ద్వారానే తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని వెల్లడించారు. ఏలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించి మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆమె కోరారు.అంతకుముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ఈనెల 1న మున్సిపాలిటీలలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, అభ్యంతరాల స్వీకరణకై మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్ తో పాటు, కంప్యూటర్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యంతరాలు స్వీకరించడం జరిగిందని తెలిపారు .వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని,ముసాయిదా జాబితా ముందే అన్ని రాజకీయ పార్టీలకు అందచేయాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మున్సిపల్ కమిషనర్లు, తదితరులు హాజరయ్యారు.

## రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్



**హన్వాడ, జనవరి 05 (జనం సాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లాలోని హన్వాడ మండల కేంద్రంలో ఉన్న మాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ సందర్శించారు. ఉదయం బాలికలందరూ కలిసి టిఫిన్ తీసుకుంటుండగా ఆయన వారితో పాటు టిఫిన్ చేశారు. టిఫిన్ నాణ్యత ఎలా ఉందని, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థినులతో సంభాషించుకుంటూ భోజనం చేయడం గమనార్హం. అనంతరం పక్కనే ఉన్న వంటగదిని, నిత్యావసర సరుకులు ఉంచే గదిని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. చింతపండు, మంచి నూనె, కూరగాయలు వంటి వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. భోజన సదుపాయాలు, శుభ్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు.ఆ తర్వాత 10వ తరగతి క్లాస్ రూమ్‌కు వెళ్లి, పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థినులకు మానసిక సన్నద్ధతపై ముఖ్యమైన సూచనలు చేశారు. సందేహాలను వెంటనే పరిష్కరించుకోవాలని, అన్ని సబ్జెక్టులపై బలమైన పట్టు సాధించాలని, క్రమశిక్షణతో చదువుకోవాలని ఆయన సలహాలు ఇచ్చారు. ఈ సందర్భ ద్వారా విద్యార్థినుల భోజన, వసతి సౌకర్యాలు, అకడమిక్ ప్రోత్సాహం పట్ల అధికారులు చూపుతున్న శ్రద్ధను బాలికలు హర్షంగా అందుకున్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్,జనవరి 06 ( జనం సాక్షి)**

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జహీరాబాద్ పట్టణం శ్రీ రామ్ నగర్ కాలనీకి చెందిన మదపతి స్వరూపకు అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారురాలుకు జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు మరియు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, సీనియర్ నాయకులు ప్రభు,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,హౌసింగ్ బోర్డు వార్డ్ అధ్యక్షులు వెంకటేశం, ఫయాజ్ పాల్గొన్నారు.




## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**నో హెల్మెట్ నో ప్యూయల్**

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి**



**మహబూబ్ నగర్ క్రైమ్ జనవరి06(జనం సాక్షి):** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు మంగళవారం మహబూబ్‌నగర్ టౌన్ పరిధిలోని పెట్రోల్ బంక్ యజమానులతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయకూడ దదని పెట్రోల్ బంక్ యజమానులకు సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని, రోడ్డు ప్రమాదాల్లో తల గాయాల వల్ల జరిగే మృతులను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన వివరించారు. అలాగే నో హెల్మెట్ నో ప్యూయల్ అనే నినాదంతో అన్ని పెట్రోల్ బంకుల్లో స్పష్టమైన బోర్డులు ఏర్పాటు చేసి, ఇకపై హెల్మెట్ లేకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయరాదని పెట్రోల్ బంక్ యజమానులకు స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. దీని ద్వారా ద్విచక్ర వాహనదారుల్లో అవగాహన పెరిగి రోడ్డు భద్రత మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని, ప్రజల భద్రత దృష్ట్యా పెట్రోల్ బంక్ యజమానులు పోలీస్ శాఖకు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.

# బాల కార్మికులు పని చేయించుకుంటున్న యజమానులపై చర్యలు తీసుకోవాలి

**పరిశ్రమలలో బాల కార్మికుల నిర్మూలనపై ఆర్డీఓ జయ చంద్రా రెడ్డి సమీక్ష సమావేశం**

**తూప్రాన్ జనవరి 06 ( జనంసాక్షి)** డివిజన్‌లోని కంపెనీలలో వ్యాపార సంస్థలు బాల కార్మికుల పని చేయించుకుంటున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని బాల కార్మికులకు తగు పునరావాస చర్యలు తీసుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. తూప్రాన్ ఆర్డీఓ జయ చంద్రా రెడ్డి ఆపరేషన్ స్మైలో భాగంగ పరిశ్రమలలో పని చేస్తున్న బాల కార్మికుల అంశంపై తూప్రాన్ డివిజన్ లోని మండల గిర్దావర్లు, గ్రామ పాలన ఆఫీసర్ లతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల కార్మిక వ్యవస్థ చట్ట విరుద్ధమని, బాలల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని దీనిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఆర్డీఓ జయ చంద్రా రెడ్డి స్పష్టంగా తెలియజేశారు. 14 సంవత్సరాలలోపు పని



చేస్తున్న బాల కార్మికులను గుర్తించాలని మండలాలు మరియు గ్రామాల పరిధిలో ఉన్న పరిశ్రమలు, వర్క్‌షాప్‌లు, దుకాణాలు, ఇటుక బట్టీలు, చిన్న తయారీ కేంద్రాలు మొదలైన వాటిలో బాల కార్మికులు పనిచేస్తున్నారా అనే విషయంపై క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని సూచించారు. బాల కార్మికులు గుర్తించబడిన పక్షంలో వెంటనే వారిని పనుల నుంచి విముక్తి చేసి, సంబంధిత కార్మిక, విద్య, మహిళా-శిశు సంక్షమ శాఖలకు సమాచారం అందించాలని ఆదేశించారు. అదేవిధంగా బాల కార్మికులను పనిచేయిస్తున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేయడంలో ఎలాంటి అలసత్వం వహించరాదని ఆర్డీఓ జయ చంద్రా రెడ్డి స్పష్టం చేశారు. విముక్తి పొందిన బాలలకు విద్య, పునరావాసం, ప్రభుత్వ సంక్షమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తల్లిదండ్రులు, పరిశ్రమ యజమానులు, ప్రజలకు బాల కార్మిక వ్యవస్థ దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని ఆర్డీఓ తెలిపారు.

# చిన్నపాటి సస్యరక్షణ చర్యలతో రబీలో మెరుగైన దిగుబడి



**- రబీ పంటలను సాగు చేసిన రైతులకు ఏఓ అవగాహన**

**న్యాల్ కల్, జనవరి 6, జనవరి 06 ( జనంసాక్షి)** ఖరీఫ్ సీజన్‌లో కృష్ణ అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రస్తుతం రభీసీజన్ లో సాగు చేసిన, చేయనున్న పలు రకాల పంటల సాగుతో మెరుగైన దిగుబడి సాధించవచ్చని, చిన్నపాటి సస్యరక్షణ చర్యలతో మెరుగైన ఫలితాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ రైతులకు సూచించారు. మంగళ వారం మండలంలోని చాల్కి గ్రామ రైతు వేదికలో చాల్కి, హుస్సేన్ నగర్ రైతులు, కౌలు రైతులకు రభిపంటల సాగుపై అవగాహన కల్పించారు. కేవలం 30-40 రోజుల్లో పెరుగుదల కలిగిన శనగ, జొన్న, కుసుమ, తదితర పంటలకు వేప నూనెను నూనెతో పిచకారి చేపడితే ప్రాథమిక దశలోనే మెరుగైన ఫలితాలను పొందవచ్చని అవగాహన కల్పించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని పలు పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ లు సాయి కిరణ్ రెడ్డి, నాగేష్, స్థానిక సర్పంచ్ జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఖయ్యూం, హుమ్నాపూర్ సర్పంచ్ చందు, రైతులు రాజేష్, రాజప్ప పాటిల్, రియాజ్ పాటిల్, మున్ను పాటిల్, గుణవంత్ పాటిల్, శ్రీకాంత్, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా పూర్తిగా నిషేధం

**- విక్రయించినా, వినియోగించినా చర్యలు - జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 06 ( జనంసాక్షి)** జిల్లా పరిధిలో చైనా మంజాను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా సీసీఎస్ పోలీసుల, స్థానిక పోలీస్ల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగించడంతో పాటు, ప్రజలు, వాహనదారులు, పక్షులకు ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గతంలో చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక ప్రమాదాలు



చోటు చేసుకున్నాయని, కొన్నిసార్లు గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడిన ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. ఈ కారణాల దృష్ట్యానే చైనా మంజాపై సంపూర్ణ నిషేధం విధించబడిందని జిల్లా ఎస్పీ వివరించారు. చైనా మంజా విక్రయాలు, వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టంఉ1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా, ఎవరికీ హాని కలగని సాధారణ దారాలతో గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గాలిపటాలు ఎగురవేసే వారు తప్పనిసరిగా కరెంట్ స్థంభాలకు దూరంగా, మైదానాలు వంటి సురక్షితమైన ప్రదేశాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు. అలాగే బిల్డింగులపై నుంచి గాలిపటాలు ఎగురవేసే వారు తగిన భద్రతా చర్యలు పాటించి అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

## మహిళా రక్షణ, భద్రత కోసం షీ టీం

**- అవగాహన సదస్సులో కల్వకుర్తి సీఐ నాగార్జున**

**ఊర్కొండజనవరి 06 ( జనంసాక్షి)** మహిళ రక్షణ భద్రత కోసం షీ టీం పని చేస్తుందని ఎవరినా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వేధింపులకు గురిచేసిన పోలీసులను ఆశ్రయించాలని కల్వకుర్తి సీఐ నాగార్జున తెలియజేశారు. మండలంలోని ఊర్కొండపేట సూర్యలత స్పిన్నింగ్ మిల్లులో నాగర్ కర్నూలు జిల్లా షీ టీం ఆధ్వర్యంలో మహిళా




రక్షణ,చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,మహిళలు, విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని , ప్రయాణం చేసే అమ్మాయిలు, మహిళలు కచ్చితంగా టి సేఫ్ యాప్ ని డౌన్లోడ్ చేసుకొని ప్రయాణంలో ఉన్నపుడు తప్పక యాప్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. మహిళలు ఏ సమస్య ఎదురైనా ధైర్యంగా ఎదుర్కో వాలి తప్ప అధైర్య పడోద్దని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే వెంటనే వారి సమస్యలు, వివరాలు పోలీసులకు తెలిపితే తక్షణ సహాయం అందుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ శంకర్ సిసిఎస్, ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ, ఎస్సై రమాదేవి సైబర్ క్రైమ్, ఎస్సై రజిత,ఏఎస్ఐ జానకి రాములు, హెడ్ కానిస్టేబుల్స్ వెంకటయ్య , వెంకట్ స్వామి, పద్మ ,ఊర్కొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్ స్టాప్ ఏర్పాటు గురించి మంత్రికి వినతి

**వెల్దండ జనవరి 06 ( జనంసాక్షి) :** వెల్దండ మండలం లోని రాగాయిపల్లి గేటు వద్ద ఆర్టీసీ బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ సామ వెంకటయ్య మంగళవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బస్ స్టాప్ ఏర్పాటు గురించి అచ్చంపేట,



కల్వకుర్తి డిపో మేనేజర్లకు పలుసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. గ్రామం నుండి మహిళలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, వృద్ధులు హైదరాబాద్, కల్వకుర్తి ప్రాంతాలకు వెళ్లేవారు బస్ స్టాప్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ గేటు నుండి చౌదర్పల్లి, కుప్పగండ్ల, గోల్లోనిపల్లి, పలుగు తండ, శంకర కొండ తండా.. ఈ 6 గ్రామ పంచాయతీల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, ఆమనగల్ ఏఎంసీ చైర్మన్ కి ఆట నరసింహ, సర్పంచ్లు సామ వెంకటయ్య, జవహర్లాల్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద నివారణకు రోడ్డుకి ఇరువైపులా మొక్కలు తొలగింపు

**వెల్దండ జనవరి 06 ( జనంసాక్షి) :** మండల పరిధిలోని పోతేపల్లి సర్పంచ్ తగుల కొండల యాదవ్, తాండ్ర గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డిలు ఆయా గ్రామాల మధ్యన రోడ్డుకు ఇరువైపులా, ప్రమాద భరితంగా పెరిగిన మొక్కలను జెసిబి సహాయంతో తొలగించి,



రోడ్డుపై గల గుంతలను పూడ్చి వేశారు. ప్రమాద నివారణకు మొక్కలు తొలగించి గుంతలు పూడ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామస్వామి, వార్డు సభ్యులు వావిళ్ళ కొండల్, అశోక్ కుమార్, మార్కండేయుడు, యాదగిరి, మల్లేష్ యాదవ్, బాలస్వామి, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీకి శుభాకాంక్షలు మహమ్మదాబాద్ ఉప సర్పంచ్ పవన్ కుమార్

**మహమ్మదాబాద్ జనవరి 6 జనంసాక్షి :** మహమ్మదాబాద్ ఉపసర్పంచి ఇ పవన్ కుమార్ మంగళవారం నాడు జిల్లా ఎస్పీ ఐపీఎస్ జానకిని కలిసి శాలువతో సన్మానించి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా,గ్రామంలో జరుగుతున్న విషయాల గురించి మాట్లాడుకున్నట్లు తెలిపారు.





## గ్రామంలో విద్యుత్తు సమస్యను త్వరలోనే తీరుస్తాం : గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత

**వీపనగండ్ల, జనవరి 7 ( జనం సాక్షి)**
వీపనగండ్ల మండల గోపల్ దీన్నే గ్రామంలో వార్డులలో కరెంటు స్తంభాలు, లైట్లు,కరెంటు వైర్లు లేక చాలామంది గ్రామ ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యపై గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత కరెంట్ ఏఈ భగవంతు నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ స్తంభాలు వైర్లు లేక గ్రామంలో ఎక్కడైతే అవసరం ఉన్నాయో ఏర్పాటు చేయాలని ఎ ఈ భగవంతు నాయక్ ను అడగగానే గ్రామానికి వచ్చి గ్రామానికి వచ్చి స్తంభాలు వైర్లు అవసరం ఉన్నాయో అక్కడ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఏఈ భగవంతు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో అవసరం మేరకు విద్యుత్ సమస్యను తీరుస్తామని అన్నారు. సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య ను పరిష్కరిస్తామని విద్యుత్ ఏఈ అన్నారు. గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 4000 రూపాయలు పింఛన్లు వెంటనే అమలు చేయాలని కోరారు.గ్రామంలో వితంతులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, వృద్ధుల పింఛన్ల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులైన వారికి పింఛన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, లైన్ మేన్ నరేష్, కురుమూర్తి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల టిఫిన్ బిల్లులు మంజూరు చేయండి

**- ఈనెల 17 నుండి మధ్యాహ్నం భోజనం బంద్**

**మల్దకల్ జనవరి 6 (జనంసాక్షి ) :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని గొర్లఖాన్దొడ్డి ఎంపిహెచ్ఎస్ పాఠశాలలో 2024 ఫిబ్రవరి నెల సంబంధించిన టిఫిన్ బిల్లులు మంజూరు చేయాలని మంగళవారము జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. సంవత్సరం గడిచిన ఇంతవరకు బిల్లులు రాకపోవడంతో అప్పు చేసి పెట్టాల్సి వచ్చింది అన్నారు. పాఠశాలలో 70000 మంజూరు చేయాలని లేని పక్షంలో ఈ నెల 17వ తేదీ నుండి మధ్యాహ్నం భోజనం బంద్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజనం వంట కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శేషన్న హెచ్చరించారు. మండలంలోని ప్రాథమిక పాఠశాల బలిగెర కు ఫిబ్రవరి నెల 26, 674 రూపాయలు,మార్చి నెల 9647 రూపాయలు మొత్తం లక్ష 6480 రూపాయలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రతి సోమవారం ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్కు హైదరాబాదులోని ప్రజాదర్బార్లు వినతి పత్రాలు అందించారు.

## 11న ఉచిత వైద్య శిబిరం : సర్పంచ్ మద్దిలేటి యాదవ్




**శ్రీరంగాపూర్ :** శ్రీరంగాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ యం మద్దిలేటి యాదవ్ తెలిపారు. శ్రీరంగాపూర్ గ్రామంలో ఈనెల 11/01/2026 ఆదివారం జడ్పీహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్ శ్రీరంగాపూర్ రోజునజనని హాస్పిటల్ పెబ్బేరు వారిచేమన శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ యం మద్దిలేటి గారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయ టం జరుగుతుంది. ఉచిత వైద్య శిబిరంలో... చిన్న పిల్లలకులి మరియు గర్భిణీ స్త్రీలకు,స్త్రీలకు సంబందించిన సమస్యలపై ఉచితంగా చూడబడును అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో ఓపి, మందులు ఉచితంగా ఇవ్వబడును.ఉచిత వైద్య శిబిరంకు వచ్చు వారు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురాగలరు. ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ యం మద్దిలేటియాదవ్ ప్రకటనలు కోరారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహణ

**- ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఇందిరా**



**మహబూబ్ నగర్ క్రైమ్ జనవరి06(జనం సాక్షి)**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా 2 టౌన్ పోలీసులు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథా రిటీ, మహబూబ్‌నగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నందు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ముఖ్య అతిథిగా హాజరై ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రోడ్డు భద్రత ప్రా ముఖ్యతపై ప్రసంగించారు. రోడ్లపై వాహనాలు నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా జాగ్రత్తలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ విని యోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం ప్రమాదాలకు దారి తీస్తుందని వివరించారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా పోలీసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డీఎస్పీ వెంకటేశ్వర్లు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, న్యాయవాదులు రవికుమార్ యాదవ్, కార్తీక్, డ్రైవర్లు పాల్గొన్నారు.

## తాండ్ర నుండి పోతేపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగింపు



**వెల్దండ జనవరి 06 ( జనంసాక్షి) :**
మండల పరిధిలోని పోతేపల్లి గ్రామం నుండి తాండ్ర వరకు రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ చెట్ల తోపాటు తదితర పిచ్చి మొక్కలను పోతేపల్లి సర్పం చ్ తగుళ్ల కొండల్ యాదవ్ జెసిబి సహాయం తో తొలగించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, సంక్షమం కొరకు పరితపిస్తారని, ఊరి బాగు కోసం రహదారుల వెంబడి భారీగా పెరగడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారాయని, దీంతో చాలామంది గ్రామస్తులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని పేర్కొన్నారు. అదే విధంగా ఇరు వైపులా రహదారి వెంబడి వాహనాల రాకపోకలతో రోడ్డు గుంతలు గుంతలుగా మారి ఇబ్బంది కరంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో జీజదీ సహాయంతో గుంతలలో మట్టితో పూడ్చినట్లు గ్రామ సర్పంచ్ లితగుళ్ళ కొండలు యాదవ్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న తాండ్ర సర్పంచ్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లివార్డు మెంబర్స్, నాయకులు రామస్వామి, వావిళ్ళ కొండలు, అశోక్ కుమార్, మార్కండేయుడు, యాదగిరి, మల్లేష్ యాదవ్, బాలస్వామి, సాయి, మహేష్‌లి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన



**శ్రీరంగాపూర్ మండల్ జనవరి 6 జనం సాక్షి :**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం నందు మంగళవారం రోజు బాల్య వివాహాల నిర్మూలన ఫోక్స చట్టం, బాల కార్మికుల నిర్మూలన, బడిని మధ్యలో మానివేసిన పిల్లలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాలల పరిరక్షణ కోసం ఉపయోగించే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 10 98 , 112,100 పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే 1098 నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలియజే యడం జరిగింది. బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని, చదువుకు దూరం కావలసి వస్తుందని, మానసిక ఒత్తిడికి గురికావాల్సి వస్తుందని పేర్కొనడం జరిగింది. బాల్య వివాహాల నిర్మూలనకై సమావేశానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సర్పంచ్ మద్దిలేటి ఉప సర్పంచ్ కళ్యాణి కారి కాజా వార్డ్ మెంబర్లు ఏఎస్ఐ మన్నెపు రెడ్డి పంచాయతీ కార్యదర్శి సహదేవుడు ఉపాధ్యాయురాలు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాలొన్నారు.

## నర్సరీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- ఊరుకొండ పేట సర్పంచ్ అబ్దుల్ రషీద్**



**ఊర్కొండ జనవరి 6 , (జనం సాక్షి)**
నర్సరీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సర్పంచ్ అబ్దుల్ రషీద్ అన్నారు. మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామ నర్సరీని మంగళవారం గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్,ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు సందర్శించి,మొక్కల పెంపకం తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెరుగుతున్న వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలు మరియు నీడను ఇచ్చే మొక్కలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం సర్పంచ్ అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నర్సరీలో మొక్కలను ఆరోగ్యంగా పెంచాలని,రాబోయే వర్షాకాలం నాటికి లక్ష్యనికి అనుగుణంగా మొక్కలను సిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో మొక్కలు ఎండిపోకుండా ఉదయం,సాయంత్రం నీరు పట్టాలన్నారు. గ్రామస్తులకు పంపిణీ చేసేందుకు వీలుగా పండ్ల మొక్కలు మామిడి,జామ, నిమ్మ,పూల మొక్కలను అధిక సంఖ్యలో పెంచాలని తెలిపారు.నర్సరీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి,వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇబ్రాహీం, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు, నాయకులు అజహర్ నర్సరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయండి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కోరిన అఖిలపక్ష బృందం నాయకులు**

**పటాన్చెరు జనవరి 6(జనం సాక్షి)** పరిపాలన సౌలభ్యం, ప్రజల సౌకర్యార్థం కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పాత అమీన్పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామాల అఖిలపక్ష బృంద సభ్యులు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమీన్పూర్ పేరుతో కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ, సుల్తాన్పూర్, జానకంపేట, దాయర, ఐలాపూర్, ఐలాపూర్ తాండ, వడకపల్లి గ్రామాలతో కలిసి మండలాన్ని



ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీనీ జిహెచ్ఎంసి లో విలీనం చేయడంతో పాటు బీరంగూడ, అమీన్పూర్ కేంద్రాలుగా రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విభజనలో అమీన్పూర్ మండలానికి తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. 8 గ్రామాల పరిధిలో 60 వేలకు పైగా జనాభాతో పాటు సుల్తాన్పూర్ ఇండస్ట్రియల్ పార్క్ తో పాటు 40 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని వారు తెలిపారు. పరిపాలన సౌలభ్యం, అభివృద్ధి వికేంద్రీకరణ కోసం కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందించాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి నూతన డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచులు కృష్ణ, శ్రీకాంత్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత .. ప్రతి ఒక్కరీ బాధ్యత : సీఐ జార్జ్

**పాపన్నపేట, జనవరి 6 (జనంసాక్షి) :** ద్విచక్ర వాహన దారులకు శిరస్త్రాణం ప్రాణ రక్ష అని మెదక్ గ్రామీణ సీఐ జార్జ్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి నార్సింగి గ్రామ చౌరస్తా వద్ద వాహన దారులకు రోడ్డు భద్రత నిబంధనల పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ..వాహన దారులు శిరస్త్రాణంతో పాటు సీటు బెల్టు ధరించాల న్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం,అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం,శిరస్త్రాణం,సీటు బెల్టు ఉపయోగించక పోవడం వలన జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడి బాధ్యతని,ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడలని,వాహనాలను ఆపసవ్య దిశలో నడపవద్దన్నారు.

# కొమ్మూరి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**- జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి**

**- నాగపురిలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ 150 మంది కాంగ్రెస్‌లో చేరిక**



**చేర్యాల జనవరి 06 (జనంసాక్షి) :** జనగామ నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల మండలం నాగపూరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు,కార్యకర్తలు 150 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నాగపురి గ్రామాన్ని నా స్వగ్రామంలా భావిస్తాను. గతంలో గ్రామ అభివృద్ధి నా బాధ్యతగా తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్ సబ్‌స్టేషన్, పాఠశాల భవనాలు, వాటర్ ప్లాంట్లు, గోదావరి జలాలు, సీసీ రోడ్లు, నల్లపోచమ్మ దేవాలయ భవనం, కడవేర్గు బ్రిడ్జి వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టాను. కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిది అందరినీ సమానంగా చూస్తుందని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించుకుందాం అని భరోసా ఇచ్చారు. గత పాలకులు తెలంగాణను ధనిక,అభివృద్ధి రాష్ట్రం నుంచి పేదరిక రాష్ట్రంగా మార్చి, ప్రజల సొమ్మును దోచుకొని తమ కుటుంబాలు మాత్రం వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు ఈ వాస్తవాలను గమనించి ఇటీవల జరిగిన గ్రామస్థాయి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని, రానున్న మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, జనగామ ప్రాంతంలో బీఆర్ఎస్ రాజకీయాలకు శాశ్వత ముగింపు పలకాలని ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ప్రజాపక్ష విధానాలపై విశ్వాసం ఉంచి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు చేశారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన విషయం అందరికి తెలిసిందే, కెసిఆర్ అధికారం రాకముందు చెప్పిందొకటి అధికారం వచ్చిన తర్వాత చేసింది ఒకటి, బిఆర్ఎస్ పార్టీ అంటే కుటుంబ పార్టీగా మార్చి ఎవరికి వారే రాష్ట్రాన్ని అందిన కాడికి దోచుకుని, అధికారం పోయిన తర్వాత కుటుంబ సభ్యులు ఒకరిపై ఒకరు నిందలు వేసుకునే పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర సంపాదన దోచుకుని దాచుకున్న బిఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడాలనే సంకల్పంతో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హస్తం కండువా కప్పుకొని కాంగ్రెస్ కుటుంబంలోకి అడుగుపెట్టామని, ప్రజా వ్యతిరేక విధానాలకు తాము ఇక మద్దతు ఇవ్వమని, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, కాంగ్రెస్ పార్టీ విజయానికి ఐక్యంగా పనిచేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, మండల అధ్యక్షులు కొమ్ము రవి, మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి నాగపురి గ్రామశాఖ అధ్యక్షులు చెన్నమల్లు బాబు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్కాపూర్‌లో హరితహారం చెట్లు నరికిన వ్యక్తి పై కేసు నమోదు

**- ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఓం ప్రకాష్**

**తూప్రాన్, జనవరి 6 (జనం సాక్షి):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చక్కటి వాతావరణం నెలకొల్పన్న నేపథ్యంలో రోడ్డుకు ఇరువైపులా చక్కటి చెట్లను పెంపకం చేస్తే కొందరు వ్యక్తులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం గ్రామంలో భారీగా పెరిగిన హరితహారం చెట్లను ఎలాంటి పర్మిషన్లు లేకుండా నరికి వేయడం జరిగింది. దీనిపై గ్రామస్తులు తీవ్రంగా ఆందోళన చెందుతూ ఖండించారు. ముఖ్యంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ చిరంజీవి, సెక్షన్ ఆఫీసర్ ఓం ప్రకాష్ లకు చెట్లు నరికిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఫారెస్ట్ అధికారుల వివరణ గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ చిరంజీవి సెక్షన్ ఆఫీసర్ ఓం ప్రకాష్‌లు చెట్లు నరికిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఇకమీదట ఇలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు చేపడితే చటపరమైన కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు.

## సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నరసింహారెడ్డి



**కొండాపూర్ జనవరి 6 (జనం సాక్షి) :** సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నరసింహారెడ్డిని నియమించారు. ఈ మేరకు మంగళవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి నియామక పత్రం అందజేశారు. కొండాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డిని సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించి అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈనెల 9న ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.

# గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం

**మొగుడంపల్లి, జనవరి 6 (జనం సాక్ష):** మండల పరిధిలోని ఇప్పేపల్లి గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారంగా పాత బోరును మరమ్మతులు చేసి తిరిగి నీటి సరఫరా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మామిడిగి కవిత నాగిశెట్టి చొరవతో బోరు మరమ్మతులు పూర్తి చేయగా, ప్రస్తుతం గ్రామస్తులకు తాగునీరు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, స్థానికులు బోరు వద్దకు చేరుకుని నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. గత కొంతకాలంగా తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ఇప్పుడు నీరు అందుతుండటంతో ఆనందం వ్యక్తం చేశారు. స్థానికుల సహకారంతో బోరు పంపును మరమ్మతు చేయడంతో సమీప నివాసాలకు రోజువారీ అవసరాలకు సరిపడా నీరు లభించనుంది. గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గనున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడిగి నాగిశెట్టి, డిప్యూటీ సర్పంచ్ ఎండి. షఫీ, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## నేటి నుండి నూతన భవనంలో ప్రభుత్వ ఆసుపత్రి సేవలు

- పాత ఆస్పత్రి నుంచి కొత్త భవనంలోకి మార్పు

**చేర్యాల జనవరి 06, (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి గత కొద్ది రోజుల క్రితం స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభం అయిన విషయం తెలిసిందే, చిన్న చిన్న పనులను పూర్తి చేసి నేటి నుండి పూర్తిస్థాయిలో నూతన భవనంలో రోగులకు వైద్య సేవలు అందించనున్నారు. చేర్యాల ప్రాంత ప్రజలందరూ నేటి నుండి ఓపి సేవలు, ఐపీ సేవలు కాని కొత్తగా నిర్మించిన కొత్త ప్రభుత్వ ఆసుపత్రి భవనం బీడీ కాలనీలో అందుబాటులో ఉంటాయి అని చేర్యాల ఆసుపత్రి వైద్యాధికారులు తెలిపారు.

## విద్యార్థులకు బ్లాంకెట్స్ అందజేత



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 6 (జనం సాక్షి):** పేద విద్యార్థుల సంక్షేమం కోసం చలి నుండి రక్షణగా విద్యార్థులకు ఉపయోగపడే బ్లాంకెట్స్ అందించి తోడ్పాటు అందించిన శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వర్క్స్ (ఫ్యాక్టరీ చిన్నాశివనూర్ గ్రామం, చేగుంట మండలం, మెదక్ జిల్లా వారి సేవలు అభినందనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో జిఎం ఇండస్ట్రీ జి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలాని, 200 బ్లాంకెట్స్ అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమానికి వారికి ఉపయోగపడే చలి రక్షణగా బ్లాంకెట్స్ అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరికొంతమంది ముందుకు వచ్చి బ్లాంకెట్స్ అందించి నట్లయితే వెంటనే పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు,వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ జిఎం లక్ష్మనారాయణ, మేనేజర్ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదవండి లక్ష్యాన్ని సాధించండి

- జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 6 ( జనం సాక్షి)** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య విద్యార్థులకు సూచించారు. మంగళవారం జిన్నారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. సిలబస్ పూర్తి అయిందా, ప్రాక్టికల్స్ ఎప్పుడు ప్రారంభమవుతున్నాయి, హాల్ టికెట్లు వచ్చాయా, పరీక్ష కేంద్రాల వివరాలు తెలుసుకున్నారా అంటూ ఆరా తీశారు .ఇంటర్ సెకండియర్ విద్యార్థులు ఎంసెట్, నీట్ తదితర పోటీ పరీక్షలకు ఎంతమంది సిద్ధమవుతున్నారో, ఏ పరీక్షలు రాయాలను కుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి మంచి కళాశాలల్లో సీట్లు పొందేలా చదవాలని ప్రోత్సహించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచే సరైన ప్రణాళికతో చదువును ప్రారంభించాలని ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సూచించారు. మీ కెరియర్ మొత్తం ఇంటర్ చదువుతోనే నిర్ణయమవుతుంది. క్రమశిక్షణతో, లక్ష్యంతో చదివితే తప్పకుండా విజయం మీ సొంతమవుతుందని కలెక్టర్ విద్యార్థులకు హితవు చేశారు. అనంతరం కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పలు తరగతులను కలియతిరిగి పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సిలబస్ పురోగతి, ప్రతిరోజూ జరుగుతున్న ప్రత్యేక తరగతులు, బోధిస్తున్న సబ్జెక్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతపై అడగగా విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థులు జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేలా లక్ష్యంతో చదవాలని కలెక్టర్ సూచించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి అంటూ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, కస్తూర్బా బాలిక విద్యాలయ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

- అట్రాసిటీ కేసులు వెంటనే పరిష్కరించాలి
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి6( జనం సాక్షి)** ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులు, పోలీస్, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద వివిధ శాఖల ద్వారా వెచ్చిస్తున్న నిధులు, తదితర అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదలకు సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. పదోన్నతుల్లో, రోస్టర్ అమలులో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించబోమని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్నందున మంజూరులు తీసుకో వలసిన బాధ్యత ఎంపీడీవోలదని పేర్కొన్నారు.అనంతరం పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన పది మంది ఎస్సీ రైతులకు డ్రాఫ్ట్ పాస్‌బుక్‌లను అందజేశారు. పలువురు ఎస్సీ, ఎస్టీలు తమ సమస్యలపై అందజేసిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, అదనపు ఎస్పీ రఘునందన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, డీఎస్పీలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మదేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ
- అంబరాన్నంటిన సంబరాలు

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 6 (జనం సాక్షి):** జనహృదయనేత, పేదల పెన్నిధి, అనునిత్యం ప్రజాసేవ కోసం పరితపించే నాయకురాలు, ఆపదలో నేనున్నానంటు అండగా నిలిచే గొప్ప నాయకురాలు, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,తెలంగాణ తొలి మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్ వారి నివాసం కొంపల్లిలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కొంపల్లిలోని వారి నివాసంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆర్కేశ్ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు నాయకుల ఆధ్వర్యంలో పద్మ దేవేందర్ రెడ్డి చేత కేక్ కట్ చేయించారు. పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె.జితేందర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ పుట్టి. విజయలక్ష్మి యాదగిరి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బాదే. చంద్రం,పట్టణ నాయకులతో కలసి గజమాలతో ఘనంగా సన్మానించి కేక చేయించారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు కలసి



కేక్ ను ఒకరికొకరు తినిపించుకొని స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ.. పద్మదేవేందర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఎల్లప్పుడూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా జిల్లాలోని వివిధ మండల కేంద్రాల్లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు కేకులు కట్ చేసి పద్మ దేవేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జయరాజ్, కిషోర్,ఆర్కే శ్రీనివాస్, మాయ. మల్లేశం,జెల్ల



గాయత్రి, సోహెల్, పట్టణ పార్టీ కోకన్వీనర్లు లింగారెడ్డి, జుబెర్ అహ్మద్, కండెల. సాయిలు నాయకులు ప్రభు రెడ్డి, ఏసుగుల. రాజు,శంకర్,నగేష్, మధు, రుక్మా చారి, ఫాజిల్,గోపాల్, సంతోష్, శ్రీనివాస్ గౌడ్,శ్రీను నాయక్ స్వామి నాయక్,మోహన్ నాయక్, ఎంబిపూర్ మహేష్, రంజిత్, కిరణ్,చంద్ పాషా భువన్ తదితరులు పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు**

మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేసి పద్మదేవేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి హరీష్ రావు , అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ కూడా పూల మొక్కను





అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**కెసిఆర్ ఆశీర్వాదం తీసుకున్న పద్మదేవేందర్ రెడ్డి**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ని వారి వ్యవసాయ క్షేత్రం ఎర్రవల్లిలో మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కెసిఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ పద్మ దేవేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.